RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 261 శుక్రవారం, అక్టోబర్ 09, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

హైదరాబాద్‌లో ఇండీ కూటమి

‘చలో లోక్‌భవన్’ ఉద్రిక్తం

- మంత్రులను అరెస్ట్ చేసిన పోలీసులు




హైదరాబాద్ :హైదరాబాద్‌లో ‘సేవ్ డెమోక్రసీ’ పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన చలో లోక్ భవన్ ఉద్రిక్తంగా మారింది. నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, వామపక్ష పార్టీ నేతలు ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు.దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ‘సేవ్ డెమోక్రసీ’ పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన ‘చలో లోక్‌భవన్’ కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్ భవన్ వరకు కూటమి నేతలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజారుద్దీన్, శ్రీధర్ బాబు, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తదితర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు.ఇండీ కూటమి ఆధ్వర్యంలో తలపెట్టిన ర్యాలీ లోక్‌భవన్ వద్దకు చేరుకునే సరికి భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు అప్రమత్తమయ్యారు. బారికేడ్లను ఏర్పాటు చేసి నేతలను ముందుకు వెళ్లకుండా నిలువరించారు. దీంతో పోలీసులకు, ఇండీ కూటమి నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అక్కడ కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో మంత్రులు పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డి లోక్ భవన్ ఎదుట నడిరోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో మంత్రులను అదుపులోకి తీసుకుని డీసీఎంలోకి ఎక్కించి పంజాగుట్ట పీఎస్‌కు తరలించారు.

వచ్చేది మరో

ఎండాకాలమే!

- రాష్ట్రంలో రానున్న రోజుల వాతావరణంపై ఐఎండీ అలర్ట్



హైదరాబాద్ :

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. సాధారణం కన్నా 3 నుంచి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నట్లు హైదరాబాద్‌వాతావరణకేంద్రంప్రకటించింది. దీంతో ఉక్కపోత వాతావరణం నెలకొని జనం అసౌకర్యానికి గురవుతున్నారు. రాబోయే రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఈ విధంగానే కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. అలాగే తెలంగాణ నుంచి నైరుతి రుతుపవనాలనిష్క్రమణప్రారంభమైందన్నార ు. ఉత్తర, మధ్య తెలంగాణ నుంచి నిష్క్రమించిన నైరుతి రుతుపవనాలు, రేపటికల్లాపూర్తిస్థాయిలోతిరోగమనమవుతా యని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోఉండబోయేవాతావరణపరిస్థితుల ను తెలుసుకోవడానికి ఈనాడు-ఈటీవీ భారత్ ఐఎండీఅధికారిశ్రీనివాస్‌రావుతో ప్రత్యేక ముఖాముఖి నిర్వహించింది.

బెంగాల్, బీహార్ తర్వాత తెలంగాణను

టార్గెట్ చేస్తున్నారు



హైదరాబాద్ :తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ కు మ్మక్కై ఏకంగా 92 లక్షల ఓట్లను తొలగించాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉండటానికి మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, ప్రజలు ఇప్పటికైనా మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయ న ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. దేశవ్యాప్తంగా యథేచ్ఛగా ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. “బీహార్, పశ్చిమ బెంగాల్ తర్వాత ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం తెలంగాణను టార్గెట్ చేసింది. మోదీ, అమిత్ షా పాలనలో గత 12 ఏళ్లలో ప్రజలకు ఏమైనా మేలు జరిగిందా అని ఆలోచించుకోవాలి” అని ఆయన అన్నారు. తాము ప్రజాస్వామ్య బద్ధంగానే నిరసన తెలుపుతున్నామని స్పష్టం చేశారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన్ను పదవి నుంచి తొలగించే వరకు తమ ఉద్యమం ఆగదని తేల్చి చెప్పారు. మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును దేశ ప్రజలు గమనిస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జూరాల కాలువకు నీరొదిలిన

రైతులపై కేసు

- 14 మంది అన్నదాతలపై ఎఫ్ఐఆర్



హైదరాబాద్ :జూరాల ఎడమగట్టు కాలువ నుంచి నీటిని విడుదల చేసుకున్న రైతులపై అమరచింత పోలీసులు కేసు నమోదు చేశారు. జూరాల ప్రాజెక్టు అధికారుల ఫిర్యాదుతో 14 మంది రైతులపై ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. పంటలు ఎండుతున్నందున కాలువలకు నీటిని విడుదల చేయాలంటూ గత నెలలో స్థానిక గ్రామాల రైతులు ఆందోళన నిర్వహించారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడం తో సెప్టెంబర్ 19న ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్? ధ్వంసం చేసి బలవంతంగా నీటిని విడుదల చేసుకున్నారు. దీంతో ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడంతో పాటు అధికారుల విధులకు ఆటంకం కలిగించారంటూ ప్రాజెక్ట్? నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సమీవుల్లా అమరచింత ఠాణాలో ఫిర్యాదు చేశారు.ఆరేపల్లి, మూలమల్ల, క్యాతెపల్లి తదితర గ్రామాల రైతులు భారీగా గుమిగూడి జూరాల ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ యాక్సెస్ డోర్లు, సెక్యూరిటీ ఫాస్టెనింగ్?లు సైతం పగులగొట్టినట్లు డీఈఈ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కంట్రోల్ యూనిట్?లోకి అనుమతి లేకుండా చొరబడి లెఫ్ట్ కెనాల్ గేట్లను బలవంతంగా ఎత్తి, నీటిని విడుదల చేయడంతో దాని స్ట్రూరాడ్లు వంగిపోయినట్లు తెలిపారు. ప్రజా ఆస్తులను ధ్వంసం చేసినందుకు కారకులపై తగిన చర్యలు తీసుకోవాలని డీఈఈ తన ఫిర్యాదులో వెల్లడించారు. ఈ మేరకు ప్రాపర్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు అమరచింత ఎస్సై పార్వతి తెలిపారు. అలాగే జూరాల ప్రాజెక్టు నుంచి నీరు వదలాలంటూ సెప్టెంబర్ 21న నిరసన చేపట్టిన బీఆర్?ఎస్, బీజేపీ నేతల పైన కూడా కేసులు నమోదయ్యాయి.

ధర్మేంద్ర ప్రధాన్‌కు ఏం జరిగిందో.. ప్రధాని మోదీకి అదే జరుగుతుంది

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్ పై ప్రధాని మోదీ చర్యలు తీసుకోవాలని సూచించారు. (గురువారం) సీఈసీకి వ్యతిరేకంగా విపక్షాలు చేపట్టిన నిరసనలో పాల్గొన్న రేవంత్.. బీజేపీ తీరును తీవ్రంగా విమర్శించారు. 'మొదట మతాన్ని, భాషను ఉపయోగించుకుని ప్రధాని మోదీ నెగ్గేందుకు ప్రయత్నించారు. ఆ తరువాత ఈడీ, సీబీఐ సంస్థలను ఉపయోగించి గెలిచేందుకు ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు ఈ ప్రయోగాలు చెల్లవని 13 కోట్ల ఓట్లు తొలగించి మళ్లీ అధికారం చేపట్టాలనుకుంటున్నారు' అని ఆయన మండిపడ్డారు. బ్రిటీషర్స్ సైమన్ కమిషన్ వాడితే, బీజేపీ ఎన్నికల కమిషన్ వాడుతోందని ఆరోపించారు. నాడు భగత్ సింగ్ పోరాటం చేస్తే నేడు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారన్నారు. బలహీన వర్గాల వారి ఓట్లను కాపాడటమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఓట్ల తొలగింపు కాంగ్రెస్ సమస్య కాదని దేశ ప్రజల సమస్య అని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని, 'సర్' ప్రక్రియను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ పంతాలకు పోకుండా వెంటనే స్పందించాలన్నారు. లేకపోతే ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో ఏం జరిగిందో ప్రధాని మోదీ విషయంలో కూడా అదే జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ ఓట్ల తొలగింపు ద్వారా రెండు రకాల పౌరులు ఏర్పడుతున్నారని





రేవంత్ వివరించారు. ఓటు ఉన్నవారు ఓటు లేని వారిని ద్వితీ య పౌరులుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

రైతులకు బేడీలా?

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్:



పంటలు కాపాడుకునేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని, అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' ఖాతా వేదికగా స్పందించారు. "కళ్ల ముందే ఎండుతున్న పంటలకు నీరివ్వమని అడిగిన రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి పాలన లో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారిం ది" అని హరీశ్ రావు విమర్శించారు. వారి చేతగానితనం వల్ల పంటలకు నీరందకపోతే, కడుపు మండి నిలదీసిన రైతులపై అక్రమ కేసులు బనాయిస్తారా? అని ప్రశ్నించారు. కృష్ణాలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించి, ఇప్పుడు రైతులను శిక్షిస్తున్నారని ఆరోపించారు."ఇది ప్రజా పాలన కాదు. ప్రజా పీడన. తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?" అని హరీశ్ రావు నిలదీశారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో పెద్ద ఎత స్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

తెలంగాణ పాలనలో

డిజిటల్ విప్లవం.

- ఇకపై జీవోలు, అనుమతులన్నీ ఆన్‌లైన్ ద్వారానే



హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వ శాఖల పూర్తిస్థాయి డిజిటలైజేషన్, ప్రభుత్వ ఉద్యోగుల ఎలక్ట్రానిక్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉన్నతాధికారులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలనలో పారదర్శకతను పెంచడంతో పాటు ప్రజలకు, ఉద్యోగులకు ప్రభుత్వ సేవలను వేగవంతం చేయడమే లక్ష్యంగా పరిపాలనా వ్యవస్థలో పలు విప్లవాత్మక డిజిటల్ మార్పులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో పలు కీలక నిర్ణయాలు, మార్గదర్శకాలను వెలువరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరి వివరాలను ఈనెల 15వ తేదీ నాటికి తప్పని సరిగా పోర్టల్‌లో నమోదు చేయాలని సీఎస్ స్పష్టమైన గడువు విధించారు.[పతి ఉద్యోగి సర్వీస్ వివరాలు, పదోన్నతులు, లీవ్స్, పే స్కేల్స్ తదితర సేవా రికార్డులన్నీ ఇకపై ఆన్‌లైన్ వేదికగానే పూర్తి పారదర్శకంగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖల అనుమతులు, అధికారిక ఉత్తర్వులు అన్నింటినీ ఇకపై కేవలం డిజిటల్ విధానంలోనే జారీ చేయాలని నిర్ణయించారు. ఆర్థిక శాఖకు సంబంధించిన అన్ని రకాల మంజూరులు , నిధుల చెల్లింపులు నూరు శాతం ఆన్‌లైన్ పద్ధతిలోనే జరగాల్సి ఉంటుం ది.వివిధ అభివృద్ధి, సంక్షేమ పనులకు సంబంధి ంచిన సాంకేతిక అనుమతులను కూడా ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారానే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

నాపై పోటీ చేసి గెలువు

కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్



హైదరాబాద్ :ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ బహిరంగ సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో తనపై పోటీ చేసి గెలవాలని, ఈ పోరులో తాడోపేడో తేల్చుకుందామని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఇండియా కూటమి చేపట్టిన 'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉప ఎన్నికకు తాను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. 'దానం నాగేందర్ అంటేనే ఒక బ్రాండ్' అని ధీమా వ్యక్తం చేసిన ఆయన, ఈ ఉప ఎన్నిక తమ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఒక రెఫరెండంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలపైనా దానం స్పందించారు. ప్రజల ఓటు హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని, ఆ అధికారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించా రు. ఈ నిరసనలకు రాహుల్ గాంధీతో పాటు ఇండీ కూటమి నేతలు, యువత మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై అనర్హత వేటు పడటంతో ఈ స్థానం ఖాళీ అయింది.

కొందుర్గు స్కాన్ ఎనర్జీ ఐరన్ కంపెనీలో తీవ్ర విషాదం.

- కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యానికి ఓ కార్మికుడి మృతి..
- మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు
- యాజమాన్యం, అధికారుల నిర్లక్ష్యంపై భగ్గుమన్న ప్రజా ఆగ్రహం



కొందుర్గు, అక్టోబర్ 09 (తెలంగాణ డైలీ న్యూస్) :

కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వివిధ కంపెనీల యాజమాన్యం ఏదైనా ప్రమాదములకు గురైతే కంపెనీలో కనీస సౌకర్యాలు లేని పరిస్థితి.. సమాధాన గురైన మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు బారోసానిచ్చే కంపెనీల యాజమాన్యాలు వెనకాడుగువేస్తుండడం దుర్మార్గమైన చర్య అని ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రం సమీపంలో ఉన్న స్కాన్ ఎనర్జీ ఐరన్ కంపెనీ యాజమాన్యం అధికారుల అత్యంత బాధ్యతారహిత, నిర్లక్ష్యపు వైఖరి కారణంగా మరో నిండు ప్రాణం గాల్లో కలిసిపోయింది. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల ప్రాణాలంటే లెక్కలేకుండా పోయిందా? లాభాలు మాత్రం యాజమాన్యానికి దక్కుతుంటే, కార్మికుల జీవితాలు మాత్రం బలిపీఠం ఎక్కాల్సిందేనా? అంటూ సర్వత్రా తీవ్ర ఆగ్రహం, వ్యక్తమవుతోంది. ?పరిశ్రమలో భద్రతా నిబంధనలు పూర్తిగా గాలికి వదలడం వల్లే ఈ దారుణ సంఘటన జరిగిందని, ఇది ముమ్మాటికీ యాజమాన్య హత్యేనని కార్మిక సంఘాలు, స్థానికులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. లాభాలు కోట్లాది రూపాయల లాభాలను ఆర్జిస్తున్న స్కాన్ ఎనర్జీ ఐరన్ కంపెనీ యాజమాన్యం, కార్మికుల ప్రాణాలను మాత్రం గాలికి వదిలేసింది. కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా, రక్షణ పరికరాలు అందించకుండా కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఒక కార్మికుడు మృత్యువాత పడితే ఆ కుటుంబానికి దిక్కెవరు? యాజమాన్యం విలాసాల కోసం శ్రామికుల ప్రాణాలను పణంగా పెడుతున్న ఈ దారుణ తీరుపై అన్ని వర్గాల నుండి తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.

– పనిలో నుండి తీసేస్తారనే భయంతో చెప్పుకోలేని కార్మికులు..

పరిశ్రమలో జరుగుతున్న అక్రమాలను, భద్రతా లోపాలను ఏ చిన్న కార్మికుడైనా ప్రశ్నిస్తే.. వెంటనే వారిని పనిలో నుండి తొలగిస్తామని యాజమాన్యం బెదిరింపులకు పాల్పడుతోంది. కనీస హక్కుల గురించి నోరు మెదిపే స్వేచ్ఛ కూడా లేకుండా కార్మికుల గొంతును నొక్కుతున్నారు. ఉద్యోగ భద్రత లేకపోవడంతో కార్మికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతుకులు వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొంది. ఈ దారుణ పరిస్థితులపై కార్మిక శాఖ ఎందుకు స్పందించడం లేదని నిలదీస్తున్నారు.

– ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే అధికారుల హడావిడి..

ఏదైనా ప్రాణాంతక ప్రమాదం జరిగి కార్మికుడు చనిపోతేనే మీడియా ముందు హడావుడి చేసే అధికారులు, కార్మిక సంఘాల నాయకులు.. కొద్ది రోజులు గడిచాక ఆ విషయాన్నే పూర్తిగా విస్మరిస్తున్నారు. కేసులను నీరుగార్చడం, యాజమాన్యాలతో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకోవడం పరిపాటిగా మారింది. శాశ్వత నివారణ చర్యలు చేపట్టకుండా కేవలం తాత్కాలిక డ్రామాలు ఆడుతూ కార్మికుల జీవితాలతో చెలగాటలాడుతున్నారని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

– చట్టాలు కాగితాలకే పరిమితమా.. ఆచరణలో శూన్యమా..

కార్మికుల రక్షణ కోసం ఎన్నో చట్టాలు, కఠినమైన నిబంధనలు ఉన్నప్పటికీ.. వాటిని అమలు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. రక్షణ పరికరాలు, సేఫ్టీ బెల్టులు, హెల్మెట్లు వంటి కనీస వస్తువులు కూడా అందించకుండా కార్మికులను మృత్యువు ఒడికి నెడుతున్నారు. చట్టాలను అమలు చేయాల్సిన యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతోనే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయి.

– నిద్రమత్తులో వీడని అధికారులు..

ఈ ప్రమాదానికి కంపెనీ యాజమాన్యంతో పాటు సంబంధిత శాఖల అధికారులదే పూర్తి బాధ్యత అని విమర్శలు గుప్పిస్తున్నారు. పరిశ్రమల్లో భద్రతా నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అని తనిఖీ చేయాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. లంచాలకు కక్కుర్తిపడి తూతూమంత్రంగా తనిఖీలు చేయడం వల్లే యాజమాన్యాలు ఏ మాత్రం భయం లేకుండా నిబంధనలను కాలరాస్తున్నాయి. అధికారుల ఈ పర్యవేక్షణ లోపమే అమాయక కార్మికులపాలిట యమపాశంగా మారుతోంది.

– తక్షణమే అమలు చేయాల్సిన డిమాండ్లు

స్కాన్ ఎనర్జీ ఐరన్ కంపెనీలో జరిగిన ప్రమాదంపై ఉన్నతాధికారులు సమగ్ర న్యాయ విచారణ జరిపించాలి. కార్మికుడి ప్రాణాలు పోవడానికి కారణమైన యాజమాన్యంపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలి.మృతి చెందిన కార్మికుని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుని, భారీ నష్టపరిహారం తక్షణమే చెల్లించాలి. నిద్రమత్తులో ఉన్న సంబంధిత శాఖ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. ?జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టం చేసి, ప్రతి రోజూ నిఘా పెట్టాలి. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు మేల్కొని తక్షణ చర్యలు తీసుకోకపోతే, కార్మిక సంఘాలన్నింటినీ ఏకం చేసి పరిశ్రమల ముందు ఉమ్మడి ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

చేవెళ్లలో దారుణం.. సెల్‌ఫోన్ చోరీ వివాదం, ఒకరి హత్య.



చేవెళ్ల, అక్టోబర్ 09(తెలంగాణ డైలీ న్యూస్) :

చేవెళ్ల బస్టాండ్ ఆవరణలో చోటుచేసుకున్న ఓ చోరీ ఘటన చివరకు దారుణ హత్యకు దారితీసింది. స్థానికంగా సంచలనం సృష్టించిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ?చేవెళ్ల గ్రామానికి చెందిన కొజ్జంకి కృష్ణ, సాయి విజయ్, రాజుతో పాటు మరో నలుగురు వ్యక్తులు కలిసి వికారాబాద్ జిల్లా కొడంగల్‌కు చెందిన ఒక వ్యక్తి వద్ద ఉన్న సెల్‌ఫోన్, ఏటీఎం కార్డుతో పాటు కొంత నగదును అపహరించారు. బాధితుడు తన ఫోన్ గురించి నిలదీయగా, చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కందవాడ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్‌లో దానిని దాచిపెట్టినట్లు నిందితులు తెలిపారు. ఆ ఫోన్‌ను తిరిగి తెచ్చుకునేందుకు బాధితుడు మరియు నిందితులు ముగ్గురూ కలిసి మోటార్ సైకిల్‌పై డంపింగ్ యార్డ్ వద్దకు వెళ్లారు. అక్కడ ఆస్తులు, ఫోన్ విషయమై వారి మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ గొడవ కాస్తా తారాస్థాయికి చేరి, వారు కర్రలతో పరస్పరం కొట్టుకునే వరకు వెళ్లింది. ఈ క్రమంలో జరిగిన దాడిలో ఆ వ్యక్తిని హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. సమాచారం అందుకున్న చేవెళ్ల పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితుడి మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ దొంగతనానికి, హత్యకు పాల్పడిన నిందితులను అదుపులోకి తీసుకుని తీవ్రంగా విచారిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, పూర్తి వివరాల కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

కరెంటు కోతలపై రోడ్డెక్కిన రైతులు.

- వికారాబాద్-తాండూర్ రహదారి దిగ్బంధం



వికారాబాద్, అక్టోబర్ 09 (తెలంగాణ డైలీ న్యూస్) :

వికారాబాద్ నియోజకవర్గంలో తీవ్రమైన విద్యుత్ కోతలను నిరసిస్తూ ధారూర్ మండల పరిధిలోని రైతులు రోడ్డెక్కారు. వికారాబాద్ – తాండూర్ ప్రధాన రహదారిని దిగ్బంధించి ఆందోళన చేపట్టారు. ధారూర్ మండలం కేరెల్లి, ఇబ్బనూర్, కొండాపూర్ కుర్దు, బాచారం తదితర గ్రామాల రైతులు ఈ ధర్నాలో పెద్దఎత్తున పాల్గొన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేవరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ నాయకులు ఆనంద్ మాదిగ మాట్లాడుతూ.. తాను స్వయంగా రైతునని, విద్యుత్ కోతల వల్ల తన బోరు మోటర్, బావి మోటర్ కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పగటిపూట నిరంతరం విద్యుత్ సరఫరా నిలిపివేస్తుండటంతో పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. చుట్టుపక్కల నియోజకవర్గాల్లో 24 గంటల విద్యుత్ ఇస్తుంటే, వికారాబాద్ నియోజకవర్గంలో మాత్రం కేవలం 2 నుంచి 3 గంటలు మాత్రమే నాణ్యత లేని కరెంటు ఇస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్ శాఖ సిబ్బంది ఎల్‌సీ (లైన్ క్లియరెన్స్) పేరుతో ఇష్టానుసారంగా కరెంటు నిలిపివేస్తున్నారని రైతులు ఆరోపించారు. ఎల్‌సీల బెడద తప్పాలంటే ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఆన్-అఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 24 గంటల ఉచిత విద్యుత్ హామీ వికారాబాద్‌లో అమలు కావడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జలంధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కురువ అనంతయ్య, చాకలి లింగయ్య, పిల్లికండ్ల అనంతయ్య, శ్రీకాంత్ రెడ్డి, ఓం పాల్, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేటలో ప్రకృతి విలయం.. కనుమరుగవుతున్న గుట్టలు...

- చరిత్ర కలిగిన సహజసిద్ధమైన గుట్టల అక్రమ తవ్వకాలు...
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న భూ బకాసురులు...
- మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు
- అధికారుల నిర్లక్ష్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు







నవాబు పేట, అక్టోబర్ (తెలంగాణ డైలీ న్యూస్) :

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న భూ బకాసురులు, అక్రమార్కులు, బహిరంగంగా దందా సాగుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ, మైనింగ్ శాఖలు. ప్రకృతి సంపదపై అక్రమార్కులు పంజా విసురుతున్నారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన సహజసిద్ధమైన గుట్టలను ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా తవ్వుకుంటూ పోతున్నారు. ఈ దారుణమైన అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయానికి గండి పడుతోంది. ప్రకృతిని కాపాడాల్సిన అధికారులే ఈ దందాను చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి. మండలంలో జరుగుతున్న ఈ విధ్వంసంపై స్థానిక ప్రజలు, రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అధికారుల నిర్లక్ష్యం, అక్రమార్కుల దురాగతాలు ఏ స్థాయిలో ఉన్నాయో స్పష్టంగా వెల్లడవుతోంది. మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలంలోని పొమాల గ్రామ శివారులో ఉన్న చింతరాళ్ల గుట్ట వద్ద పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయి. అక్కడ జెసిబి యంత్రాలను ఉపయోగించి పెద్దపెద్ద బండరాళ్లను తొలగిస్తున్నారు. ఎర్రమట్టిని పూర్తిగా తవ్వి అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటు న్నారు. ఇంత బహిరంగంగా భూమిని ఆక్రమించి ప్రకృతి విధ్వంసం జరుగుతున్నా అధికారులకు అసలు కనిపిస్తోందా లేదా అని ప్రజలు నిలదీస్తున్నారు.

– కనుమరుగవుతున్న గుట్టలో

ఇక జంగమయ్యపల్లి గ్రామ శివారులో రోడ్డు పక్కనే ఉన్న గుట్టను పూర్తిగా ముక్కలు ముక్కలుగా నరుకుతున్నారు. మిషీన్లను ఉపయోగించి గుట్టను కోసి పెద్ద పెద్ద రాళ్లుగా మారుస్తున్నారు. రోడ్డు పక్కనే రాళ్ల కుప్పలుగా పోసి బహిరంగంగా అమ్మేసుకుంటున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న పక్కా అక్రమ క్వారీ దందా ఇది అని స్థానికులు ఆధారాలతో సహా చెబుతున్నారు.?అలాగే యన్మగండ్ల గ్రామ శివారులో ఉన్న ప్రసిద్ధమైన అయ్యప్ప కొండ కుడివైపు ఎడమవైపు భాగాలను పూర్తిగా తవ్వేశారు. పచ్చని పంట పొలాలకు అతి సమీపంలో ఉన్న ఈ గుట్టను సగం వరకు తవ్వేశారు. రాళ్లను పగలగొట్టడానికి భారీగా రంధ్రాలు చేసి డ్రిల్ చేసిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పంట పొలాలకు ఆనుకుని ఇలా భారీ యంత్రాలతో డ్రిల్ చేసి తవ్వితే అమాయక రైతుల బతుకులు ఏమైపోవాలని అంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– ఇష్టానుసారంగా అక్రమ దందా

ఒక గుట్టను తవ్వాలంటే మైనింగ్ శాఖ నుంచి లీజు, రెవెన్యూ శాఖ నుంచి ఎన్ఓసి, అటవీశాఖ పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. కానీ నవాబుపేటలోని ఈ మూడు చోట్లలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఈ ఇష్టానుసార దందా సాగుతోంది. ఈ గుట్టలు వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు అడుగంటకుండా కాపాడుకో వడానికి ఎంతో ముఖ్యమైన వనరులుగా ఉన్నాయి. వీటిని ఇలాగే విచక్షణారహితంగా ధ్వంసం చేస్తూ పోతే భవిష్యత్తులో నవాబుపేట మండలం పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. ?రోడ్డు పక్కనే అందరికీ కనిపించేలా ఇంత బహిరంగంగా తవ్వకాలు జరుగుతుంటే మైనింగ్, రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నట్లు. అధికారుల ప్రత్యక్ష లంచాలు, అండదండలు లేకపోతే ఇన్ని పెద్ద యంత్రాలతో ఇలాంటి అక్రమ తవ్వకాలు అసలు సాధ్యం కావు. ఈ విషయమై మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మైనింగ్ అధికారి తక్షణమే స్పందించి బాధ్యులపై ఉక్కుపాదం మోపాలి.

– కఠిన చర్యలు తీసుకోవాలి.. – గ్రామస్తుల డిమాండ్

బాధ్యులైన అధికారుల మీద కూడా వెంటనే శాఖాపరమైన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వస్తున్నాయి. వెంటనే రంగంలోకి దిగి డ్రోన్ సర్వే నిర్వహించి పోమాల చింతరాళ్ల గుట్టల వద్ద జరుగుతున్న మోసాన్ని బయటపెట్టాలి. జంగమయ్యపల్లి గుట్ట మరియు యన్మగండ్ల అయ్యప్ప కొండ ప్రాంతాలలో జరుగుతున్న అక్రమ తవ్వకాలను పూర్తిగా అడ్డుకోవాలి. ప్రకృతి సంపదను నాశనం చేస్తున్న అక్రమార్కులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారి ఆస్తులను జప్తు చేసి, భారీగా జరిమానాలు విధించాలి. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు మౌనం వీడి స్పందించకపోతే ప్రజలే నేరుగా ఉద్యమించి కార్యాలయాలను ముట్టడించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

కొల్లూరులో ఘనంగా ప్రారంభం కానున్న దసరా బోనాలు..

- కళాకారులకు అండగా పి. వాసు యాదవ్

నవాబుపేట, అక్టోబర్ 09 (తెలంగాణ డైలీ న్యూస్) :



మన సంప్రదాయా లను, కళలను కాపాడడంలో మహబూబ్ నగర్ జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పి. వాసు యాదవ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. నవాబుపేట మండలం కొల్లూరు గ్రామంలో గ్రామ దేవతలైన పోచమ్మ, భవాని మాత, బంగారు మైసమ్మ దసరా బోనాల ఉత్సవాల సందర్భంగా ఆయన స్థానిక కళాకారులకు అండగా నిలిచారు.?కనుమరుగవుతున్న మన సంప్రదాయ డప్పు కళను బ్రతికించాలనే గొప్ప ఆలోచనతో, వాసు యాదవ్ తన సొంత ఖర్చులతో 4 కొత్త డప్పులను కొనుగోలు చేసి కళాకారులకు అందజేశారు. అంతేకాకుండా, ఆ డప్పులపై డొనేటెడ్ బై పి.వాసు యాదవ్" అని ముద్రించి ఇవ్వడం విశేషం. ఈ సందర్భంగా డప్పు కళాకారులకు ఆర్థిక సాయం అందించి, ఘనంగా సత్కరించి వారిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. మా కళను గుర్తించి, సొంత ఖర్చులతో డప్పులు ఇచ్చి, ఆర్థికంగా ప్రోత్సహించిన వాసు యాదవ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. వారి ఈ సహకారం మాకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది" అని కళాకారులు ఆనందం వ్యక్తం చేశారు. సంస్కృతిని కాపాడుతూ కళాకారులను ఆదుకుంటున్న వాసు యాదవ్ సేవలను గ్రామస్తులు, భక్తులు కొనియాడుతున్నారు. ?ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ లంబ వెంకటయ్య, మిల్క్ సెంటర్ రామకృష్ణ, వడ్డే నరేష్, బ్యాగరి చెన్నయ్య, మంగలి రఘు, బ్యాగరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన జిల్లా అధ్యక్షులు

రాజాపేట అక్టోబర్ 8

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా గురువారం రేణికుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. బిజెపి మండల అధ్యక్షులు మేకల రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం రెడ్డి,ఉపాధ్యక్షులు బూరుగు శేఖర్ రెడ్డి,యువ మోర్చా ఉపాధ్యక్షులు ఐరన్ శ్రీధర్,రంగ భాస్కర్,ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.



తొగుట నూతన సీఐగా ఎం. శ్రీను.

- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం.. ప్రజలకు అందుబాటులో ఉంటాం.

తొగుట అక్టోబర్ 8

తొగుట సర్కిల్ నూతన సీఐగా ఎం. శ్రీను గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తొగుట సర్కిల్ సీఐగా విధులు నిర్వహించిన ఎస్‌కే లతీఫ్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఎం. శ్రీను బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది నూతన సీఐకి స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ ఎం. శ్రీను సర్కిల్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితి, పోలీస్‌స్టేషన్ల పనితీరు తదితర అంశాలపై వివరాలను తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువచ్చేలా వారికి అందుబాటులో ఉంటామని సీఐ తెలిపారు. నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచుతామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తామన్నారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎం. శ్రీను పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



మృత్యు మలుపుగా మారిన ఫతేపూర్ అడవి రహదారి...

- అధికారుల నిర్లక్ష్యానికి మరో రెండు నిండు ప్రాణాలు బలి..
- బోర్డులు లేవు.. లైట్లు లేక..తరుచు రోడ్డు ప్రమాదాలు
- ప్రమాదాలను అరికట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలి..



నవాబుపేట, అక్టోబర్ 09 (తెలంగాణ డైలీ న్యూస్) :

మృత్యు మలుపుగా మారిన ఫతేపూర్ మైసమ్మ అడవి రహదారి... అధికారుల నిర్లక్ష్యంతో రెండు నిండు ప్రాణాలు బలి, తరచు ప్రమాదాలు జరుగుతున్న నిర్లక్ష్యం వీడని అధికారులు, పాలకులు, మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలంలోని ఫతేపూర్ మైసమ్మ అడవి మూలమలుపు రోడ్డు ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇక్కడ సరైన ప్రమాద సూచికలు లేకపోవడంతో అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. నిన్న రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా, ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. నవాబుపేట – మహబూబ్ నగర్ ప్రధాన రహదారిపై ఉన్న ఈ మూలమలుపు వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.రాత్రి 9:30 గంటల తర్వాత ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు ముందు మలుపు ఉందన్న కనీస సమాచారం కూడా తెలియడం లేదు. రోడ్డుపై ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్లు మరియు రాత్రి వేళల్లో లైటింగ్ సౌకర్యం లేకపోవడమే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ క్రమంలోనే అతివేగంగా దూసుకొచ్చిన టీజీ 38 ఏ 5857 నంబర్ కారు, ఎదురుగా వస్తున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కాకర్లపాడు గ్రామానికి చెందిన గొల్ల సరిత (36) అనే మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఆటో డ్రైవర్ అమీర్ తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. ?ఈ మూలమలుపు వద్ద గతంలో కూడా అనేక ప్రాణనష్టాలు సంభవించాయి. ఇన్ని జరుగుతున్నా ఆర్ అండ్ బి, రెవెన్యూ, పోలీస్ శాఖలు స్పందించకపోవడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక రిఫ్లెక్టర్ బోర్డు ఏర్పాటు చేస్తే, ఒక స్పీడ్ బ్రేకర్ వేస్తే ఎన్నో నిండు ప్రాణాలు నిలబడతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో ప్రాణం పోకముందే అధికారులు తక్షణమే స్పందించి ఫతేపూర్ మైసమ్మ మూలమలుపు వద్ద రేడియం రిఫ్లెక్టర్లు, ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రాత్రివేళల్లో కనిపించేలా సోలార్ లైట్లు అమర్చి, స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ ప్రమాదంలో మృతి చెందిన మహిళ కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బిజెపి ఓట్ల చోరీ దానిపై మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



చేర్యాల అక్టోబర్ 9 చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ ఆవరణంలో బిజెపి ఓట్ల చోరీపై ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేసినారు. వందల మంది కార్యకర్తల్లో రాస్తారోకో చేసి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆగం రెడ్డి చేర్యాల మండల అధ్యక్షులు మంజ మల్లేశం చేర్యాల టౌన్ ప్రెసిడెంట్ గుత్తి బిక్షపతి సుద్దాల లక్ష్మణ్ ఎర్రగుంట ప్రభాకర్ గద్దల మహేందర్ సీనియర్ కార్యకర్త సీనియర్ నాయకులు ఆడపు చెంద్రయ కాంగ్రెస్ కార్యకర్తలు అనేకులు పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులే లక్ష్యం..

- హకీంపేట్ ఎక్స్‌పో ఏర్పాట్లను పరిశీలించిన - జిల్లా కలెక్టర్.



దౌల్తాబాద్, అక్టోబర్ 09 (తెలంగాణ డైలీ న్యూస్) :

రైతులకు ఆధునిక వ్యవసాయ సాగు పద్ధతులు పరిశ్రమల రంగాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు హకీంపేట్‌లో నిర్వహించనున్న ఎక్స్‌పో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి గురువారం పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రోతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించే నూతన సాగు పద్ధతులపై నిపుణులు రైతులకు ఈ ఎక్స్‌పోలో అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. యాంత్రీకరణ, పంటల మార్పిడి, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సమతుల్య వినియోగంపై ప్రత్యేక ప్రదర్శనలు ఉండనున్నాయి. అలాగే ఉద్యానవన పంటలు, కూరగాయల సాగు, పంట కోత అనంతర నిర్వహణ మార్కెటింగ్ పద్ధతులపై కూడా ఇందులో స్పష్టంగా వివరిస్తారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై ఈ వేదిక ద్వారా ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అందించే సబ్సిడీలు, రుణాలు, ప్రోత్సాహకాల గురించి రైతులకు, యువతకు పూర్తి వివరాలు తెలియజేయనున్నారు. ఎక్స్‌పోకు వచ్చే సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పార్కింగ్, విద్యుత్ వసతి కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ట్రాఫిక్ సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, దారి సులభంగా తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు నిపుణులతో నేరుగా మాట్లాడి తమ సాగు సందేహాలను నివృత్తి చేసుకునే అద్భుతమైన అవకాశం ఈ వేదిక ద్వారా కలుగుతుందని చెప్పారు. సంప్రదాయ సాగుతో పాటు ఆధునిక పద్ధతులు పాటిస్తేనే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఎక్స్‌పోను రైతులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనిత, వ్యవసాయ హార్టికల్చర్ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, పాల్గొన్నారు.

టీబి రహిత గ్రామపంచాయతీగా ఎన్నికైన తిరుమలాపూర్



తుర్కపల్లి, అక్టోబర్ 8న్యూస్

తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామపంచాయతీ టీ బి రహిత గ్రామపంచాయతీ గా అవార్డును అందుకున్నట్లు డిఎంహెచ్వో మనోహర్ తెలిపారు.. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో గ్రామ సర్పంచ్ దొరికిన రేణుక వెంకటేష్ కు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ జిల్లాలో టీ బి రహిత గ్రామపంచాయతీ అవార్డు రావడం సంతోషంగా ఉందని అన్నారు .ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, గ్రంథాలయ చైర్మన్ అవేద్ సిస్తి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు

మైసమ్మ అడవిలో దాహం కేకలు.. నీటి కోసం వన్యప్రాణుల తిప్పలు

నవాబుపేట, అక్టోబర్ 09 (తెలంగాణ డైలీ న్యూస్) :

మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం పత్తేపురం మైసమ్మ అడవిలో నీరు లేక వన్యప్రాణులు తీవ్ర దాహంతో అల్లాడిపోతున్నాయి. ఒకప్పుడు నీటి కుంటలతో కళకళలాడిన ఈ అడవిలో, ప్రస్తుతం నీటి జాడ లేక మూగజీవాల పరిస్థితి దయనీయంగా మారింది. ?మైసమ్మ అడవిలో ప్రభుత్వం గతంలో ఏర్పాటు చేసిన తాగునీటి తొట్టి పూర్తిగా ఎండిపోయి పగుళ్లు బారింది. ఇక్కడ మొత్తం 9 కుళాయిలు ఉన్నప్పటికీ, ఒక్క దాంట్లో కూడా చుక్క నీరు రావడం లేదు. ఈ క్రమంలోనే ఆకలిదప్పులతో ఉన్న ఒక నిస్సహాయ కోతి, ఎండిపోయిన కుళాయి గోడపై కూర్చుని ఒక్క బొట్టు నీటి కోసం ఆశగా ఎదురుచూస్తున్న దృశ్యం అందరినీ కలచివేస్తోంది. ఈ పరిస్థితిని పరిశీలించిన కాకర్లపాడు మాజీ ఉపసర్పంచ్ పాశం నరేందర్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ?అడవిలోని చిన్న కుంటలు, సాసర్లు అన్నీ ఎండిపోయినా ఫారెస్ట్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో ట్యాంకర్లతో నీరు పోయాల్సి ఉన్నా, అలాంటి ఏర్పాట్లు ఏమీ జరగడం లేదు. దీంతో నీటి కోసం జింకలు, నెమళ్లు, కోతులు జనావాసాల్లోకి వచ్చి కుక్కల బారిన పడుతున్నాయని, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

– అధికారులకు విజ్ఞప్తి..

జిల్లా ఫారెస్ట్ అధికారి, నవాబుపేట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంటనే స్పందించి ?ఎండిపోయిన ఈ తొట్టిలోకి రోజూ ట్యాంకర్ ద్వారా నీటిని నింపాలి. ?అడవి లోపల మరో 5 చోట్ల ఇలాంటి సాసర్ పిట్లు, సోలార్ బోరు బావులు ఏర్పాటు చేయాలి. ?మైసమ్మ అడవిని ఒక చిన్న 'అర్బన్ ఫారెస్ట్ పార్క్' గా అభివృద్ధి చేస్తే వన్యప్రాణులకు రక్షణగా ఉంటుందని ఆయన కోరారు.



మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో వికారాబాద్ అభివృద్ధి శూన్యం..

- పూటకో పార్టీ మారే మీరా విమర్శించేది.
- మాజీ ఎమ్మెల్యే పై విమర్శలను తిప్పికొట్టిన బీఆర్ఎస్ నేతలు
- దమ్ముంటే మూడేళ్లలో చేసిన అభివృద్ధి చూపించండి..
- కాంగ్రెస్ నాయకులకు - బీఆర్ఎస్ బహిరంగ సవాల్..

వికారాబాద్, అక్టోబర్ 09 (తెలంగాణ డైలీ న్యూస్) :

వికారాబాద్ నియోజకవర్గ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెతుకు ఆనంద్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలోకి జంప్ అయ్యే చరిత్ర కలిగిన కాంగ్రెస్ నాయకులకు, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే మెతుకు ఆనంద్ ను విమర్శించే నైతిక అర్హత లేదని బీఆర్ఎస్ మండల నాయకులు స్పష్టం చేశారు. ఈ మేరకు వికారాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకుల తీరును తీవ్రంగా ఎండగట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బుధవారం నాటి పరిణామాలపై అసత్య ప్రచారాలు చేస్తూ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. స్పీకర్ ను నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న హామీలపై, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై మాత్రమే ప్రశ్నించారే తప్ప, ఆయన ఎన్నడూ ఎవరిపై వ్యక్తిగత విమర్శలు చేయలేదని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ నాయకులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

- అధికార మార్పిడి రాజకీయాలపై నిలదీత

అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి గులాబీ కండువా మార్చేసే ఫిరాయింపు సంస్కృతి మీది కాదా అని కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్ నాయకులు నిలదీశారు. సిద్ధాంతాలు లేని పార్టీ నాయకులు, నిజాయితీగా ప్రజల పక్షాన నిలబడే మెతుకు ఆనంద్ పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజల కోసం నిరంతరం పరితపించే నాయకుడిపై తప్పుడు ఆరోపణలు చేస్తే వికారాబాద్ ప్రజలు సహించబోరని హెచ్చరించారు.

- మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో వికారాబాద్ అభివృద్ధి శూన్యం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా వికారాబాద్ నియోజకవర్గంలో ఎక్కడా కనీస అభివృద్ధి పనులు జరగలేదని బీఆర్ఎస్ నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు.



నియోజకవర్గంలోని రోడ్లన్నీ పూర్తిగా గుంతలమ యంగా మారి, గుంతల రోడ్లపై ప్రయాణిస్తున్న వాహనదారులు నిత్యం రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు పోతున్న ఈ దుస్థితిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు లేదా అని ప్రశ్నించారు.

-కాంగ్రెస్ నేతలకు బహిరంగ సవాల్..

ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతుంటే ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతు న్నారని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. "మీకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే మూడేళ్లలో వికారాబాద్ నియోజక వర్గంలో మీరు చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను బహిరంగంగా ప్రజల ముందు పెట్టండి" అంటూ కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ నాయకులు సవాల్ విసిరారు. చేతకాక మాటలతో కాలక్షేపం చేస్తున్నారని, ఇకనైనా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో మరింత ఉధృత పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో

- పార్టీ ప్రెసిడెంట్ గోపాల్ ముదిరాజ్,

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శేఖర్ రెడ్డి, పగిడాల అశోక్, గయాజ్ భాయ్, రాజు నాయక్ కౌన్సిలర్, మైపాల్ నాయక్, అశోక్ కౌన్సిలర్ కొత్రేపల్లి రాజేందర్ గౌడ్

ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం



చిట్యాల,అక్టోబర్ 8 : భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా గురువారం చిట్యాల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎద్దుల పురి కృష్ణ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ఫారం 6 ప్రక్రియలో అక్రమాలు జరిగాయని దీనికి కారణమైన ప్రధాన ఎన్నికల సిఇసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, చిట్యాల మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘు మా రెడ్డి, కౌన్సిలర్లు కుక్కల మోహన్, బొబ్బలి సందీపా రామ్ రెడ్డి, దేశపాక లతా రాజేష్, నాగిల్ల సుధాకర్, ఎస్ కే ఇమ్రాన్, చిట్యాల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాయారపు శివప్రసాద్, షాదికాన చైర్మన్ ఎస్.కె ఫరీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి నరసింహ, రేముడాల యాదయ్య, పోకల అశోక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

బియ్యం కొరత సృష్టిస్తున్న మిల్లర్లు, వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి:

- కూనూరు సంజయ్ దాస్ గౌడ్:

చిట్యాల,అక్టోబర్ 8 :



ఎల్ నినో ప్రభావం సాకుగా చూపి బియ్యానికి కృత్రిమ కొరత సృష్టిస్తూ, అనుమతులు లేకుండా బియ్యాన్ని దాచి, మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్న రైస్ మిల్లర్లు, వ్యాపారులపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన చిట్యాలలో విలేకరులతో మాట్లాడుతూ,గత కొద్ది రోజులుగా బియ్యం ధరలు అమాంతం పెరిగిపోయాయని సాధారణ ప్రజలు నిత్యావసర సరుకు అయిన బియ్యాన్ని కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కొంతమంది మిల్లర్లు, దళారులు కలిసి మార్కెట్లో కొరత ఉన్నట్లు భ్రమ కల్పించి, ధరలను కృత్రిమంగా పెంచి ప్రజలను దోపిడీ చేస్తున్నారన్నారు. అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా బియ్యాన్ని నిల్వ చేసి, ఎక్కువ ధరకు అమ్ముతున్న వారిని విజిలెన్స్ మరియు పౌర సరఫరాల శాఖ అధికారులు గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలని, దాచిన బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకుని, సీజ్ చేయాలన్నారు.బియ్యం విక్రయాలపై ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని అధిక ధరలకు అమ్ముతున్న వ్యాపారులపై ప్రభుత్వం వెంటనే దాడులు నిర్వహించి, కఠిన చర్యలు చేపట్టాలని లేకపోతే పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందనిప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని బియ్యం ధరలను నియంత్రించి, సామాన్య ప్రజలకు న్యాయమైన ధరకు బియ్యం అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు..

అసైన్డ్ భూమిలో డ్వాక్రా భవన నిర్మాణం..

- అధికారులను ఆశ్రయించిన రైతులు

పరిగి, అక్టోబర్ (తెలంగాణ డైలీ న్యూస్) :

అనుమతులు లేకుండా పనులు చేపడుతున్నారని రైతుల ఆరోపణ.. కలెక్టర్, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన. తమకు కేటాయించిన అసైన్డ్ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా డ్వాక్రా భవన నిర్మాణ పనులు చేపడుతు న్నారని ఆరోపిస్తూ వికారాబాద్ జిల్లాలోని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నవాబుపేట్ మండల పరిధిలోని సర్వే నంబర్ 297లో ఉన్న 30 గుంటల భూమి విషయంలో గ్రామ సర్పంచ్ అరుణ బంధయ్య గౌడ్, ఆమె భర్త బంధయ్య గౌడ్ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా భవన నిర్మాణ పనులు ప్రారంభించారని రైతు కరణం బ్రహ్మయ్య ఆరోపించారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. సర్వే నంబర్ 297లోని భూమిలో తాము గత ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. తమ జీవనాధారమైన భూమిలో తమకు సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా డ్వాక్రా భవన నిర్మాణ పనులు ప్రారంభించడం తమకు తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు.

- అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు..

భవన నిర్మాణ పనులు ప్రారంభమైన విషయం తెలిసిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని రైతులు తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని, అదేవిధంగా తహసీల్దార్ (ఎమ్మార్వో)కు కూడా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు సమస్యపై అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమికి సంబంధించిన రికార్డులు, హక్కులు, భూమి స్వరూపాన్ని అధికారులు పరిశీలించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని కోరారు.

- అధికారులు స్పందించి న్యాయం చేయాలి...



- దౌర్జన్యంగా నిర్మాణం చేపట్టడం సరికాదు..

రైతులకు సమాచారం ఇవ్వకుండా వారి ఆధీనంలో ఉన్న భూమిలో నిర్మాణ పనులు చేపట్టడం సరికాదని కరణం బ్రహ్మయ్య, రైతులు శ్రీనివాస్, ప్రకాశ్ అన్నారు. తమకు న్యాయం జరిగే వరకు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తే చట్టపరంగా పోరాటం చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ?తమ జీవనాధారమైన భూమి విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని రైతులు కోరారు. సర్వే నంబర్ 297లోని 30 గుంటల భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, అసైన్డ్ భూమి వివరాలు, నిర్మాణానికి తీసుకున్న అనుమతులు తదితర అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. తమ భూమి విషయంలో ఏర్పడిన వివాదాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఇరువర్గాల వాదనలు విని న్యాయబద్ధంగా సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా నిర్మాణ పనులు చేపట్టడం వల్ల భవిష్యత్తులో మరింత వివాదం తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి సర్వే నంబర్ 297 భూమిని పరిశీలించి, నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, భూమి హక్కులు తదితర అంశాలపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కరణం బ్రహ్మయ్య, శ్రీనివాస్, ప్రకాశ్ కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే తమ హక్కుల కోసం చట్టపరమైన మార్గంలో పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

దీపాయంపల్లి లో బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు.

- బతుకమ్మ చెరువుకు వెళ్లే దారిని సదును చేసిన గ్రామ పంచాయతీ.



దౌల్తాబాద్ అక్టోబర్ 8

దౌల్తాబాద్ మండలం దీపాయంపల్లి గ్రామంలో బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా గ్రామ మహిళలు, ప్రజలు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు అవసరమైన సౌకర్యాల కల్పనపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా గ్రామంలోని బతుకమ్మ చెరువు వద్దకు వెళ్లే దారిని సదును చేసి, ప్రజలు సులభంగా రాకపోకలు సాగించేలా ఏర్పాట్లు చేశారు.బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలను తీసుకుని చెరువు వద్దకు చేరుకుని వేడుకల్లో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో చెరువుకు వెళ్లే మార్గంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దారిని శుభ్రం చేసి సదును చేయించారు. గ్రామ ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా ఏర్పాట్లు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గజ్వేల్ దుర్గేష్, ఉపసర్పంచ్ మస్కూరి శ్రీశైలం ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహకారంతో బతుకమ్మ చెరువు పరిసరాల్లో ఏర్పాట్లు చేపట్టారు. బతుకమ్మ పండుగను గ్రామ ప్రజలంతా సంతోషంగా, సంప్రదాయబద్ధంగా జరుపుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పండుగ రోజుల్లో మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామ పంచాయతీ తరఫున సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్వేల్ దుర్గేష్, ఉపసర్పంచ్ మస్కూరి శ్రీశైలం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ దశ తర్వాతే అసలు ఆట.. వరల్డ్‌కప్‌లో 'సూపర్-7'



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రతిష్టాత్మక వన్డే వరల్డ్‌కప్ 2027 షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఈ టోర్నమెంట్‌ను మరింత ఉత్కంఠగా మార్చేందుకు ఐసీసీ పలు కీలక మార్పులు చేసింది. ముఖ్యంగా సెమీఫైనల్స్ ఆడే ముందు సరికొత్తగా సూపర్-7 స్టేజ్‌ను ప్రవేశపెట్టి క్రికెట్ అభిమానులకు సరికొత్త అనుభూతిని పంచనుంది. గతంలో గ్రూప్ దశ ముగిసిన వెంటనే నేరుగా సెమీఫైనల్స్ జరిగేవి. కానీ ఈసారి ఆ పద్ధతిలో మార్పు చేసి జట్ల మధ్య పోటీని మరింత రసవత్తరంగా మార్చాలని ఐసీసీ నిర్ణయించింది. ఈ కొత్త ఫార్మాట్ ద్వారా టోర్నమెంట్‌లో ఉత్కంఠ తారాస్థాయికి చేరుకుంటుందని క్రీడా నిపుణులు భావిస్తున్నారు.ఏమిటి ఈ సూపర్-7 స్టేజ్.. ఎలా పనిచేస్తుంది?2027 వన్డే వరల్డ్‌కప్‌లో మొత్తం 12 జట్లను ఆరు చొప్పున రెండు వేర్వేరు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్-ఏలో భారత్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, జింబాబ్వేతో పాటు ఒక క్వాలిఫైయర్ జట్టు ఉన్నాయి. అలాగే గ్రూప్-బీలో సౌతాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, ఇంగ్లండ్, బంగ్లాదేశ్‌తో పాటు మరో క్వాలిఫైయర్ జట్టు ఉన్నాయి. గ్రూప్ దశ ముగిసిన తర్వాత ప్రతి గ్రూప్ నుంచి టాప్-3 జట్లు నేరుగా సూపర్-7 స్టేజ్‌కు అర్హత సాధిస్తాయి. ఇక ఏడవ జట్టు కోసం రెండు గ్రూప్‌లలో నాల్గో స్థానంలో నిలిచిన జట్ల మధ్య పాయింట్లు, విజయాలు, నెట్ రన్ రేట్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు.

సూపర్-7 ప్రత్యేకతలు, కొత్త నిబంధనలు

ఈ సూపర్-7 స్టేజ్‌లోకి ప్రవేశించిన తర్వాత అన్ని జట్లకు సరికొత్త ఆరంభం లభిస్తుంది. గ్రూప్ దశలో సాధించిన పాయింట్లతో ఎలాంటి సంబంధం లేకుండా, పట్టిక సున్నా నుంచి మళ్లీ మొదలవుతుంది. ఈ రౌండ్‌లో ప్రతి జట్టు మిగతా జట్లతో రౌండ్ రాబిన్ పద్ధతిలో తలపడాల్సి ఉంటుంది. అంటే ప్రతి జట్టు మొత్తం 6 మ్యాచ్‌లు ఆడుతుంది. ఈ దశలో మొత్తం 21 మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాప్-4 స్థానాల్లో నిలిచిన జట్లు మాత్రమే సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. ప్రీ-సీడెడ్ నిబంధనల ప్రకారం మ్యాచ్‌ల షెడ్యూల్ ముందే స్పష్టత ఇవ్వడం వల్ల అభిమానులకు ఎలాంటి గందరగోళం ఉండదు.కనీసం రెండు సార్లు భారత్ -- పాకిస్థాన్ పోరుఐసీసీ ప్రవేశపెట్టిన ఈ కొత్త సూపర్-7 ఫార్మాట్ కారణంగా క్రికెట్ లవర్లకు అత్యంత ఇష్టమైన భారత్ -- పాకిస్థాన్ మ్యాచ్‌లు కనీసం రెండు సార్లు చూడటానికి వీలవుతుంది. షెడ్యూల్ ప్రకారం గ్రూప్ దశలో ఇరు జట్లు ఇప్పటికే ఒకసారికీ పైగా తలపడనుండగా, ఇప్పుడు సూపర్-7 స్టేజ్‌లో కూడా భారత్, పాకిస్థాన్‌ల మధ్య మరో హైవోల్టేజ్ మ్యాచ్ ఖాయమైంది. ఒకవేళ నాకౌట్ దశలైన సెమీఫైనల్ లేదా ఫైనల్‌లో కూడా ఈ రెండు జట్లు తలపడితే, అభిమానులకు మూడోసారి కూడా ఈ చిరకాల



అంతర్జాతీయ వేదికపై చరిత్ర సృష్టించిన 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ

భారతీయ క్రికెట్ రంగానికి చెందిన టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరో అరుదైన ఘనతను సాధించాడు. కేవలం 15 సంవత్సరాల వయసులోనే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఈ కుర్రాడు, ప్రఖ్యాత టైమ్ మ్యాగజైన్ ప్రకటించిన ఽ×వీఱు100 చీవఱ్ జాబితాలో స్థానం సంపాదించుక ఽన్నాడు. భవిష్యత్తును తీర్చిదిద్దే వర్ధమాన తారల జాబితాలో ప్రపంచం నలుమూలల నుంచి ఎంపిక చేసిన ఏడుగురు అథ్లెట్లలో వైభవ్ ఒకడిగా నిలిచాడు. విశేషం ఏంటంటే ఈ ప్రతిష్టాత్మక జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక క్రికెటర్ అలాగే ఏకైక భారతీయుడు కూడా వైభవ్ కావడం గమనార్హం. ఆయన ప్రతిభను గుర్తించిన టైమ్ మ్యాగజైన్ ఫినోమ్ కేటగిరీలో చేర్చి, ప్రపంచ క్రీడా రంగంలో అత్యంత ఆకర్షణీయమైన శక్తిగా మారుతున్నా డని ప్రశంసించింది.

వైభవ్ సూర్యవంశీతో పాటు ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ జాబితాలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మరో ఆరుగురు యువ క్రీడాకారులు చోటు దక్కించుకున్నారు. వారిలో అమెరికన్ కాలేజ్ ఫుట్‌బాల్ క్వార్టర్ బ్యాక్ ఆర్చ్ మానింగ్, ఎన్బీఏ స్టార్ టైరిస్ మాక్సీ, అమెరికా మహిళల సాకర్ జట్టు డిఫెండర్ నవోమి గిర్మా ఉన్నారు. అలాగే ఫిలిప్పీన్స్ టెన్నిస్ క్రీడాకారిణి అలెగ్జాండ్రా ఈలా, అమెరికా పురుషుల సాకర్ ఆటగాడు ఫోలారిన్ బలోగున్, డబ్ల్యూఎన్బీఏ గార్డ్ ఒలివియా మైల్స్ కూడా ఈ జాబితాలో వైభవ్‌తో పాటు స్థానం పొందారు. వీరందరితో పాటు భారత్ తరఫున వైభవ్ ఒక్కడే ఈ జాబితాలో నిలవడం మన దేశానికి గర్వకారణం.వైభవ్ చిన్న వయసులోనే క్రికెట్ ప్రపంచంలో సంచలనాలు సృష్టిస్తూ వచ్చాడు. 2024లో బీహార్ తరఫున రంజీ ట్రోఫీ ద్వారా ఫస్ట్-క్లాస్ అరంగేట్రం చేసినప్పుడు ఆయన వయసు కేవలం 12 సంవత్సరాలే కావడం విశేషం. ఆ తర్వాత ఐపీఎల్ మెగా టోర్నీలో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ రూ.కోటికి ఈ యువ ఆటగాడిని దక్కించుకుంది. అరంగేట్రం చేసిన తొలి ఐపీఎల్ సీజన్‌లోనే కేవలం ఏడు మ్యాచ్‌లు ఆడి అద్భుతమైన సెంచరీ బాది

న్యూజిలాండ్‌కు రెండు వన్డే జట్లు.. బీసీసీఐ ప్లాన్స్ అదుర్స్..



వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌ను పూర్తి చేసిన తర్వాత , టీమ్ ఇండియా న్యూజిలాండ్‌కు బయలుదేరనుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పర్యటన, 2020 తర్వాత అన్ని ఫార్మాట్లలో సిరీస్ కోసం భారత జట్టు న్యూజిలాండ్‌కు వెళ్లడం ఇదే మొదటిసారి. ఈ పర్యటన టీ20 సిరీస్‌తో ప్రారంభమై, ఆ తర్వాత వన్డే, టెస్ట్ సిరీస్‌లు జరగనున్నాయి. టీ20 సిరీస్ కోసం జట్టును ఇప్పటికే ప్రకటించారు. కానీ వన్డే, టెస్ట్ సిరీస్‌ల జట్లను ఇంకా ప్రకటించాల్సి ఉంది. నివేదికల ప్రకారం, టీ20ఐలతో పాటు, ఐదు వన్డేలు, రెండు టెస్టులు కూడా ఆడతారు. టీ20ఐ సిరీస్ కోసం జట్టును ఇప్పటికే ఎంపిక చేయగా, వన్డే, టెస్ట్ జట్లను త్వరలో ఎంపిక చేయనున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, వన్డే జట్టు ఎంపికలో జాప్యానికి గల కారణాలలో ఒకటి, ప్రస్తుతం ఇండియా 'ఎ', ఆస్ట్రేలియా 'ఎ' మధ్య జరుగుతున్న వన్డే సిరీస్.

వాస్తవానికి, వన్డే సిరీస్ కోసం రెండు వేర్వేరు జట్లను ఎంపిక చేయాలని సెలక్షన్ కమిటీ ఈ రెండు సిరీస్‌ల జట్లను అక్టోబర్ 11 తర్వాత ఎంపిక చేస్తారు. ఇక్కడ ఒక ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, వన్డే సిరీస్‌ల కోసం బీసీసీఐ రెండు వేర్వేరు వన్డే జట్లను ఎంపిక న్యూజిలాండ్‌కు 2 వన్డే జట్లు..

భారత్, న్యూజిలాండ్ మధ్య టీ20ఐ సిరీస్ అక్టోబర్ 22న ప్రారంభం కానుంది. దీంతో భారత్ 40 రోజుల న్యూజిలాండ్ పర్యటన మొదలవుతుంది. ఈ సిరీస్‌లో ఐదు నిర్ణయంలో ఇండియా 'ఎ', ఆస్ట్రేలియా 'ఎ' మధ్య జరుగుతున్న సిరీస్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సిరీస్‌లో పాల్గొనే ఆటగాళ్లను సెలక్షన్ కమిటీ నిశితంగా పరిశీలిస్తుంది. వారిలో కొందరిని ఈ రెండవ జట్టుకు ఎంపిక చేస్తుంది. ఈ జట్టు చివరి రెండు వన్డేలు ఆడుతుంది. రుతురాజ్ గైక్వాడ్, సూర్యాంశ్ షెడ్గే, రజత్ పాటిదార్, యశ్ ఠాకూర్, విప్రజ్ నిగమ్ వంటి ఆటగాళ్లకు ఈ జట్టులో చోటు దక్కవచ్చు.

అలర్ట్.. తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసా..



ఎప్పటికప్పుడు.. బంగారం, వెండి ధరల్లో ఊహించని చోటుచేసుకుంటున్నాయి.. వాస్తవానికి బులియన్ మార్కెట్లో ఒక్కోసారి బంగారం ధర పెరిగితే.. మరికొన్నిసార్లు తగ్గుతూ వస్తుంటాయి.. దీనికి ప్రధాన కారణం అంతర్జాతీయ పరిస్థితులు.. అమెరికా-ఇరాన్ యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మార్కెట్ ధరలపై ప్రభావం చూపుతున్నాయని.. మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా గురువారం అక్టోబర్ 8 ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ10 మేర తగ్గి.. రూ.1,49,560 గా ఉంది.22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర 10 తగ్గి.. రూ.1,37,090 గా ఉంది.వెండి కిలో ధరపై రూ.100 మేర తగ్గి.. రూ.2,34,900 లుగా కొనసాగుతోంది.అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.ప్రధాన నగరల్లో ధరలు..హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,49,560, 22 క్యారెట్ల ధర రూ.1,37,090 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.విజయవాడలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,49,560 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,37,090 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,49,690, 22 క్యారెట్ల ధర రూ.1,37,240 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 గా కొనసాగుతోంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,49,560, 22 క్యారెట్ల ధర రూ.1,37,090 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,49,580, 22 క్యారెట్ల ధర రూ.1,37,110 ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రా ధర రూ.1,49,560, 22 క్యారెట్ల ధర రూ.1,37,090 ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

బ్యాంక్ ఖాతాదారులకు బిగ్ రిలీఫ్.. అక్టోబర్ 15 నుంచి ఇబ్బందే ఉండదు.. ఏటీఎంల ద్వారా..



యూపీఐ చెల్లింపులపై కేంద్ర ప్రభుత్వం ఇటీవలే కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. రూ.2000కు మించిన యూపీఐ ట్రాన్సాక్షన్‌లపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్) ఛార్జీలను అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. మీరు మీ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు లేదా ఇతర వ్యక్తులకు ఎంత మొత్తం పంపినా ఎలాంటి ఛార్జీలు ఉండవు. ఈ కొత్త నిబంధనలు కేవలం రిజిస్టర్డ్ వ్యాపారులకు (మర్చెంట్లకు) యూపీఐ ద్వారా చేసే చెల్లింపులకు మాత్రమే వర్తిస్తాయి. మీరు ఒక షాపులో వస్తువులు కొని యూపీఐ ద్వారా చెల్లింపు చేస్తే..ఆ వ్యాపారి ఖాతా నుండి బ్యాంకులు ఎండిఆర్. ఛార్జీలను వసూలు చేస్తాయి. ఈ చార్జీలను బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు వ్యాపారుల నుండి వసూలు చేస్తారు. యూపీఐ ద్వారా జరిగే రూ2000పైన ఉన్న చెల్లింపులకు ఈ ఛార్జీ 0.4 శాతంగా కేంద్రం నిర్ణయించింది. ఈ ఛార్జీలు వ్యాపారుల ఖాతాల నుండి నేరుగా తీసివేస్తారు. చిన్న వ్యాపారులు, తమ వ్యాపారాన్ని యూపీఐ ద్వారా రిజిస్టర్ చేసుకున్నవారిని ఇవి ప్రభావితం చేయనున్నారు. వారు తమ లావాదేవీలపై పడే ఛార్జీల గురించి అవగాహన కలిగి ఉండాలి.అయితే కొన్ని ప్రత్యేక రంగాలకు ఈ 0.4 శాతం ఛార్జ్ వర్తించదు. రైల్వే టిక్కెట్లు, టెలికాం బిల్లులు, బీమా ప్రీమియంలు, ఇంధన కొనుగోళ్లు వంటి సేవలకు యూపీఐ ద్వారా ఎంత మొత్తం చెల్లించినా కేవలం స్థిరంగా రూ.5 మాత్రమే ఛార్జీగా వసూలు చేస్తారు. ఉదాహరణకు మీరు రూ.75,000 విలువైన బీమా ప్రీమియంను యూపీఐ ద్వారా చెల్లిస్తే.. వ్యాపారికి కేవలం రూ.5 మాత్రమే ఛార్జ్ పడుతుంది. ఆన్‌లైన్ చెల్లింపుల విషయంలో మీరు ఏదైనా వ్యాపార సంస్థకు యూపీఐ ద్వారా చెల్లింపు చేసినా, ఆ ఛార్జ్ సంబంధిత వ్యాపార సంస్థకు వర్తిస్తుంది. వినియోగదారులు మాత్రం ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా యూపీఐ సేవలను యథావిధిగా ఉపయోగించుకోవచ్చు. ఈ కొత్త నిబంధనలను డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో పారదర్శకతను, స్థిరత్వాన్ని పెంచే లక్ష్యంతో కేంద్రం తీసుకొచ్చింది.అయితే యూపీఐ ఛార్జీలపై వ్యాపారులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో తిరిగి క్యాష్ పేమెంట్ల వైపు మొగ్గు చూపే అవకాశముంది. ఈ క్రమంలో ఆర్బీఐ అప్రమత్తమైంది. అక్టోబర్ 15 నుంచి ఏటీఎంలలో తగినంత నగదు లభ్యత ఉండేలా చూడాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్థిక మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులను ఆదేశించాయి. ఛార్జీల భారం నుంచి తప్పించుకునేందుకు వ్యాపారులు

బిగ్ బ్రేకింగ్.. కొత్త వడ్డీ రేట్లు ప్రకటించిన ఆర్బీఐ..



వడ్డీ రేట్లపై ఆర్బీఐ బిగ్ అనౌన్స్‌మెంట్ చేసింది. వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం రెపో రేటు 5.25 శాతంగా ఉండగా.. ఇప్పుడు 5.50 శాతానికి చేర్చింది. అక్టోబర్ 5వ తేదీ నుంచి 7వ తేదీన ఆర్బీఐ ద్రవ్య విధాన పరపతి సమావేశాలు నిర్వహించారు. ఈ మీటింగ్‌లో రెపో రేట్లపై చర్చించిన అనంతరం ఈ ప్రకటన జారీ చేశారు. వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచనుందని గత కొద్ది కాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. పలు ఏజెన్సీలు, బిజినెస్ అనలిస్టులు కూడా రెపో రేటు పెంచే అవకాశముందని అంచనాలు వేశారు. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతుండటం, ఆర్థిక వ్యవస్థపై ఎల్‌నినో ప్రభావం క్రమంలో ఆర్బీఐ వడ్డీ రేట్లను ఎలా ఉంచుతుందనే దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. దీంతో ఆర్బీఐ ప్రకటన కోసం ఎదురుచూశారు. ఇప్పుడు ఎట్టకేలకు ఆర్బీఐ నుంచి ప్రకటన వచ్చింది. ఊహించినదే జరిగింది..ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచనుందని గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు అందరూ అనుకున్నదే జరిగింది. వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచుతున్నట్లు ప్రకటించింది. ఆర్బీఐ ప్రకటనతో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. 400 పాయింట్లకు పైగా నష్టంతో సెన్సెక్స్ కొనసాగుతుండగా.. నిఫ్టీ 170 పాయింట్లకుపైగా నష్టంతో కొనసాగుతోంది. రూపాయి మారకపు విలువ 10 పైసలు క్షీణించింది. రెపో రేరటు పెంపుతో ఈఎంఐలు కడుతున్నవారిపై భారం పడనుంది. ఫ్లోటింగ్ వడ్డీ రేటు ప్రకారం లోన్లు తీసుకున్నవారికి ఈఎంఐలు పెరగనున్నాయి. అలాగే కొత్తగా లోన్లు తీసుకోవాలన్నా అధిక వడ్డీ రేట్లు పడతాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసినవారికి, కొత్త ఎఫ్‌డీ చేసేవారికి మాత్రం దీని వల్ల లాభం జరగనుంది. వడ్డీ రేట్లు పెరగడం వల్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ల వల్ల అధిక ఆదాయం లభిస్తుంది. కొంతమందికి నష్టం జరగనుండగా.. మరికొంతమందికి రెపో రేటు పెంపు వల్ల లాభం జరగనుందని చెప్పవచ్చు.మరింత పెరుగుతాయా..?

అయితే ఆర్బీఐ రెపో రేటును రానున్న రోజుల్లో మరింత పెంచే అవకాశముందని తెలుస్తోంది. విడతల వారీగా వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచనుందని సమాచారం. వచ్చే సమావేశంలో మరో 25 బేసిస్ పాయింట్లు పెంచే ఛాన్స్ ఉండగా.. విడతల వారీగా 125 బేసిస్ పాయింట్ల మేర పెంచనుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 2023లో ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచగా.. 2025లో తగ్గించింది. మూడేళ్ల తర్వాత ఇప్పుడు ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచింది.



బిగ్ బాస్ హౌస్ లోకి అడుగు పెట్టాలంటే సామాన్యులకు అగ్ని పరీక్ష కాంటెస్ట్ ఉంది.

బిగ్ బాస్ హౌస్ లోకి వెళ్లాలంటే ఈ టెస్టులు క్లియర్ చేయాల్సిందే.

మరి సెలబ్రిటీలకు ఎలాంటి టెస్టులు ఉండవా? అంటే కచ్చితంగా ఉంటాయంటోంది మాజీ కంటెస్టెంట్ దివి. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన ఆమె బిగ్ బాస్ షో గురించి పలు ఆసక్తికర విషయాలు బయట పెట్టింది.బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 రసవత్తరంగా, ఆసక్తికరంగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే విజయవంతంగా నాలుగు వారాలు పూర్తి చేసుకుంది. ఇప్పుడు ఐదో వారం కూడా కొనసాగుతోంది. ప్రస్తుతం బిగ్ బాస్ హౌస్ లో సెలబ్రిటీలతో పాటు కామనర్స్ కూడా ఉన్నారు. బిగ్ బాస్ అగ్ని పరీక్ష సీజన్ 2 ద్వారా కామనర్స్ హౌస్ లోకి అడుగు పెట్టారు. .మరి మరి బిగ్ బాస్ హౌస్ లోకి రావాలంటే సెలబ్రిటీలకు కూడా టెస్టులు ఉంటాయా? ఉంటే ఎలాంటి టెస్టులు ఉంటాయి? అని చాలా మంది ఆలోచిస్తుంటారు. అయితే బిగ్ బాస్ హౌస్ లోకి అడుగు పెట్టాలంటే సెలబ్రిటీలకు కూడా కొన్ని టెస్టులు ఉంటాయని, ఆ టెస్టు పాస్ అయితేనే వారిని హౌస్ లోకి పంపిస్తారని బిగ్ బాస్ వెనుక నిజాలను బయటపెట్టింది మాజీ కంటెస్టెంట్, ప్రముఖ నటి దివి. బిగ్ బాస్ తెలుగు సీజన్ 4లో పాల్గొన్న ఆమె తన ఆట, మాట తీరుతో అందరి దృష్టిని ఆకర్షించింది. విజేతగా నిలవకపోయినా తన ముక్కుసూటితనంతో బిగ్ బాస్ ఆడియెన్స్ మనసులు గెల్చుకుంది. తాజాగా ఓ ఛాట్ షోకు హాజరైన ఆమె బిగ్ బాస్ రియాలిటీ షో గురించి, అందులో తన ప్రయాణం, ఆ తర్వాత కెరీర్ పరంగా వచ్చిన మార్పులపై పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. అందులో భాగంగానే బిగ్ బాస్ లోకి వెళ్లే ముందు ఏం అడిగారు? ఏ ఏ టెస్టులు ఉంటాయి ? అనే విషయాలపై ఫుల్ క్లారిటీ ఇచ్చింది దివి.న్ ఎలా ఉంది? అనే విషయాన్ని కూడా చూస్తారు. ముఖ్యంగా బీపీ, షుగర్ తో పాటు మెంటల్ టెస్ట్ కూడా చేస్తారు. మీరు హౌస్ లోకి వెళ్లిన తర్వాత ఏదైనా గొడవ పెట్టుకుంటారా? లేక స్టేబుల్ గా ఉంటారా? లేదా మరేదైనా అనారోగ్య సమస్య వస్తుందా ? అనే విషయాలన్నింటినీ ముందుగా చెక్ చేస్తారు. ఈ టెస్టులన్నీ క్లియర్ చేసిన తర్వాతే బిగ్ బాస్ హౌస్ లోకి ఎంట్రీ దొరుకుతుంది' అని చెప్పుకొచ్చింది దివి. ప్రస్తుతం

' మొదట కొన్ని ఫొటోలు చూశారు. ఆ తర్వాత ఒక మూడు, నాలుగు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. వీడియో కాల్ లో ముగ్గురు, నలుగురు ఒకేసారి మాట్లాడుతారు. అది కాకుండా మళ్లీ ఒక డాక్టర్ మనతో ప్రత్యేకంగా మాట్లాడతారు. మన మెంటల్ కండిషన్ ఎలా ఉంది ? అనే విషయం చూస్తారు. ఆ తర్వాత ఫిజికల్ గా బాడీ టెస్టులు కూడా జరుగుతాయి. మన హెల్త్ కండిషన్ ఎలా ఉంది? అనే విషయాన్ని కూడా చూస్తారు. ముఖ్యంగా బీపీ, షుగర్ తో పాటు మెంటల్ టెస్ట్ కూడా చేస్తారు. మీరు హౌస్ లోకి వెళ్లిన తర్వాత ఏదైనా గొడవ పెట్టుకుంటారా? లేక స్టేబుల్ గా ఉంటారా? లేదా మరేదైనా అనారోగ్య సమస్య వస్తుందా ? అనే విషయాలన్నింటినీ ముందుగా చెక్ చేస్తారు. ఈ టెస్టులన్నీ క్లియర్ చేసిన తర్వాతే బిగ్ బాస్ హౌస్ లోకి ఎంట్రీ దొరుకుతుంది' అని చెప్పుకొచ్చింది దివి. ప్రస్తుతం ఈ బిగ్ బాస్ బ్యూటీ చెప్పిన మాటలు నెట్టింట వైరల్ గా మారాయి. బిగ్ బాస్ హౌస్ లోకి వెళ్లాలంటే ఇన్ని టెస్టులు పాస్ అవ్వాలా? అంటూ నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు.



ఓవరాక్షన్, క్రింజ్ అన్నా.. నేను వాటిని పట్టించుకోను..!

టాలీవుడ్‌లో క్రేజీ కాంబినేషన్లలో ఒకటైన విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంట మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. వీరిద్దరూ కలిసి నటించిన భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా రణబాలి విడుదలకు సిద్ధమవుతుంది. నేపథ్యంలో ప్రస్తుతం ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. దసరా కానుకగా ఈ నెల 16న సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో చిత్ర బృందం వరుస ఇంటర్వ్యూలు, ఈవెంట్లతో సినిమాపై అంచనాలు పెంచే ప్రయత్నం చేస్తోంది.అయితే సినిమా ప్రమోషన్స్ కంటే విజయ్, రష్మికల మధ్య ఉన్న వ్యక్తిగత అనుబంధానికి సంబంధించిన విషయాలే ఎక్కువగా చర్చకు రావడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా రష్మిక ప్రమోషన్ ఈవెంట్లలో ఎంతో సరదాగా, ఉత్సాహంగా కనిపించడం కొందరు నెటిజన్లకు నచ్చకపోవడంతో సోషల్ మీడియాలో ఆమెపై ట్రోలింగ్ కూడా జరుగుతోంది.తాజా ఇంటర్వ్యూలో ఇదే విషయంపై రష్మికకు ప్రశ్న ఎదురవగా.. ఆమె ఎలాంటి మొహమాటం లేకుండా తన అభిప్రాయాన్ని తెలిపింది. తాను ఎక్కడ ఉన్నా అక్కడి వాతావరణాన్ని సంతోషంగా ఉంచాలని కోరుకుంటానని చెప్పుకొచ్చింది

ది ప్యారడైజ్ ఎఫెక్ట్.. చిరంజీవి సినిమా ఆగిపోయిందా..?



నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వచ్చిన 'ది ప్యారడైజ్' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఆశించిన స్థాయిలో సినిమా మెప్పించలేకపోవడంతో ఈ మూవీపై మిక్స్డ్ టాక్ వచ్చింది. కొంతమంది సినిమా అదిరిపోయింది అంటుంటే మరికొంతమంది మాత్రం సినిమా అంతగా లేదు అంటూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సినిమా ఫలితం ప్రభావం దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తదుపరి ప్రాజెక్టులపై పడిందంటూ సోషల్ మీడియాలో రకాల వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఇదే సమయంలో శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కాల్సిన సినిమా కూడా ఆగిపోయిందనే ప్రచారం ఊపందుకుంది. అయితే తాజాగా ఈ రూమర్స్‌పై హీరో నాని స్పందించాడు. 'ది ప్యారడైజ్' విడుదల తర్వాత తొలిసారి ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాని.. సినిమా రిజల్ట్, శ్రీకాంత్ ఓదెల టాలెంట్, అలాగే చిరంజీవి ప్రాజెక్ట్ పై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ది ప్యారడైజ్ అండర్‌ఫెర్ఫార్మ్ కావడానికి కొన్ని లాజిస్టికల్ సమస్యలు కూడా కారణమయ్యాయని నాని తెలిపాడు.సినిమాను ఇంకా మెరుగ్గా తెరకెక్కించే అవకాశం ఉందని నాని అన్నాడు. అయితే సినిమా ఫలితాన్ని పక్కన పెడితే శ్రీకాంత్ ఓదెల టాలెంట్‌పై తనకు ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశాడు. శ్రీకాంత్ దగ్గర చాలా బలమైన ఆలోచనలు ఉన్నాయని, అతడి ప్రతిభపై తనకు పూర్తి నమ్మకం ఉందని నాని చెప్పాడు. ది ప్యారడైజ్ తర్వాత శ్రీకాంత్ మరింత బలంగా తిరిగి వస్తాడనే నమ్మకాన్ని వ్యక్తం చేశాడు నాని.'ది ప్యారడైజ్' తర్వాత శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో చిరంజీవితో సినిమా చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను నాని తన నిర్మిస్తున్నాడు. ఈ సినిమాను చాలా కాలం క్రితమే అధికారికంగా ప్రకటించారు. అయితే ది ప్యారడైజ్ రిజల్ట్ నేపథ్యంలో చిరంజీవి ప్రాజెక్ట్‌కి బ్రేక్ పడిందనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ప్రచారంపై నాని స్పందిస్తూ.. ది ప్యారడైజ్ ఆలస్యం కావడం వల్ల చిరంజీవి తన ఇతర ప్రాజెక్టులు, కమిట్‌మెంట్స్‌తో ముందుకు వెళ్లారని తెలిపాడు. సినిమా ఆగిపోయిందని మాత్రం తాను చెప్పలేదని స్పష్టం చేశాడు. ప్రస్తుతం ది ప్యారడైజ్ తర్వాత తాను చిరంజీవిని కలవలేదని, ఇద్దరూ కూర్చొని మాట్లాడిన తర్వాత



ఆరుగురు పతివ్రతలు' మళ్లీ వస్తున్నారు

ఈవీవీ సత్యనారాయణ బోల్డ్ అండ్ రియలిస్టిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కించిన సినిమా 'ఆరుగురు పతివ్రతలు'. 2004లో రిలీజైన ఈ మూవీ అప్పట్లో ఓ టాలీవుడ్ లో సెన్సేషన్ గా నిలిచింది.. అప్పటివరకు ఎక్కువగా ఫ్యామిలీ, కామెడీ సినిమాలతో తెరకెక్కించిన డైరెక్టర్ ఈవీవీ సత్య నారాయణ ఈ బోల్డ్ మూవీని తెరకెక్కించడం గమనార్హం. ఈ సినిమాకు కేవలం డైరెక్టర్ గానే కాదు నిర్మాతగానూ వ్యవహరించారు ఈవీవీ. కల్ట్ ఫాలోయింగ్‌తో పాటు సెపరేట్ ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్న ఈ సినిమా థియేటర్లలో మళ్లీ రిలీజ్ కానుంది. ఈ మేరకు అధికారిక ప్రకటన వచ్చేసింది. 'ఆరుగురు పతివ్రతలు' మూవీని 4k వెర్షన్‌లో అక్టోబర్ 29 (గురువారం) మళ్లీ రీ రిలీజ్ చేయనున్నారు. ఈ మేరకు స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ బోల్డ్ సినిమాలో సినిమాలో దాదాపు 40 మంది కొత్త వారు నటించడం విశేషం. అమృత, లహరి, చలపతి రావు, ఎల్‌బీ శ్రీరామ్, శ్రీకృష్ణ కౌశిక్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. భార్యాభర్తల మధ్య అనుబంధం, వివాహేతర సంబంధాలు, లైంగిక సమస్యలు, బలవంతపు పెళ్లిళ్లు, సైకోలాంటి భర్తల సైకాలజీ, లవ్, ఎమోషన్స్ వంటి అంశాలను ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టు చూపించారు డైరెక్టర్ ఈవీవీ. మరి అప్పట్లో ఓ మోస్తరుగా ఆడిన ఈ ఆరుగురు పతివ్రతలు సినిమా రీ రిలీజ్ లో ఏ మేర ఆకట్టుకుంటుందో చూడాలి.ఆరుగురు పతివ్రతలు సినిమా విషయానికి వస్తే.. పదో తరగతిలో కలిసి చదువుకున్న



ఆ సినిమా ఫ్లాప్ తో చాలా ఇబ్బందిపడ్డా..

తెలుగు సినిమా ఇండస్ట్రీలో దర్శకుడు పరశురామ్ పెట్ల తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయనను చాలామంది 'బుజ్జి' అనే పేరుతో కూడా పిలుస్తారు. ముఖ్యంగా ప్రేమకథలు, కుటుంబ భావోద్వేగాలు, కమర్షియల్ అంశాలను కలిపి సినిమాలు తెరకెక్కించడం ఆయన శైలిలో కనిపిస్తుంది.

దర్శకుడు పరశురామ్ తన సినీ ప్రస్థానంలోని ఎత్తుపల్లాలను, ముఖ్యంగా సార్ వచ్చారు చిత్రం తర్వాత ఎదురైన తీవ్రమైన సవాళ్లను వివరించారు. సార్ వచ్చారు తన జీవిత కాల డ్రీమ్ ప్రాజెక్ట్ అని, అయితే దాని వైఫల్యం తన కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో అపారమైన ప్రతిభావంతుడిగా కీర్తించిన వారు సైతం దూరం కావడమే కాకుండా, తనను గాయపరిచారని పరశురామ్ ఆవేదన వ్యక్తం చేశారు. సార్ వచ్చారు ఫ్లాప్ తర్వాత రెండేళ్ల నుంచి మూడేళ్ల పాటు తాను తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు చెప్పారు. ఈ కష్ట కాలంలో తన భార్య మాత్రమే తనకు గట్టిగా నిలబడి మద్దతు ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. అప్పటివరకు తనకు సినీ అవకాశాలు తగ్గిపోవడంతో పాటు, తనను ఎవరూ పట్టించుకోని స్థితి ఏర్పడిందని తెలిపారు. తన గత చిత్రం సోలో విజయం సాధించినప్పటికీ, సార్ వచ్చారు వైఫల్యం కారణంగా తనను తాను నిలబెట్టుకోలేకపోయానని ఒప్పుకున్నారు. తన అతి మర్యాద, మొహమాటం కారణంగానే తాను ఈ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఎవరి తప్పు లేదని ఆయన స్వీయ విమర్శ చేసుకున్నారు.

ఈ సంక్షోభ సమయంలో అల్లు అరవింద్, బన్నీ వాసు తనకు అండగా నిలిచారు. బన్నీ వాసు అప్పుడప్పుడు ఫోన్ చేసి పలకరించేవారని, ఆ ఫోనే తనకు గొప్ప రిలీఫ్‌నిచ్చేదని పరశురామ్ చెప్పారు. అల్లు అరవింద్ తనను పిలిచి, తన డెబ్యూ చిత్రం సోలోను అల్లు శిరీష్ ఎంతగానో ఇష్టపడతారని చెప్పి, శిరీష్‌తో సినిమా చేయమని అడిగారు. అప్పటికే ఒక రీమేక్ చిత్రాన్ని తీయమని అడిగినా, తనకు రీమేక్‌లు చేయడం ఇష్టం లేదని, స్వంత కథలపైనే తనకు నమ్మకం ఉందని చెప్పి నిరాకరించారు. ఆ తర్వాత అల్లు శిరీష్ కోసం శ్రీరస్తు శుభమస్తు కథను రాశారు. అల్లు అరవింద్ తనకు పది లక్షల చెక్కు ఇచ్చారని, అప్పట్లో ఆ చెక్కు తనకు వంద కోట్ల రూపాయలతో సమానమని పరశురామ్ భావోద్వేగానికి లోనయ్యారు.శ్రీరస్తు శుభమస్తు చిత్రం విజయం సాధించడంతో పరశురామ్ కెరీర్‌కు ఒక పెద్ద మలుపు లభించింది. ఈ సినిమా విజయంతో తాను ఉన్నానని, తాను ఒక దర్శకుడిగా, రచయితగా నిలబడ్డానని అల్లు అరవింద్ ఇచ్చిన ధైర్యమని పరశురామ్ స్పష్టం చేశారు. ఈ సినిమా విడుదల సమయంలోనే తనకు కుమారుడు జన్మించాడని, అల్లు అరవింద్ పట్ల కృతజ్ఞతగా తన కొడుకుకు అవ్యాన్ అని పేరు పెట్టినట్లు తెలిపారు. సినిమా పరిశ్రమలో హిట్ లేదా ఫ్లాప్ అనేవి కథకు అవకాశాలు నిర్ణయించవని, ఒక మంచి కథే విజయానికి పునాది అని ఆయన అభిప్రాయపడ్డారు. ముందు సినిమా హిట్ అయినంత మాత్రాన తదుపరి అవకాశాలు సులభంగా రావని, ప్రస్తుత కాలంలో హీరోలు కూడా మంచి కథలనే కోరుకుంటారని పరశురామ్ వివరించారు.

ఓటీటీలో ట్రెండ్ అవుతోన్న రేణూ దేశాయ్



సాధారణంగా కాశీ వెళ్లొచ్చిన వాళ్లు.. "కాశీలో అది వదిలిపెట్టాం, ఇది వదిలిపెట్టాం" అని చెబుతుంటారు. కానీ దర్శకుడు యమునా కిశోర్ గారు కాశీని చూసిన కోణం చాలా లోతైనది. "కాశీ మన నుంచి ఏమీ తీసుకోదు.. మన గుండెల్లో ఉన్న బాధను మాత్రమే తీసుకుంటుంది, తిరిగి మనకు స్వచ్ఛమైన నంతోషాన్ని ఇస్తుంది" అనే ఒక అద్భుతమైన తాత్విక థీమ్‌తో ఆయన కాశీ మజిలీ సినిమాను మలిచారు. మనిషి అంతరంగాన్ని ఆవిష్కరించే ఈ గొప్ప ఆలోచనే నేడు విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. తన 'డ్రీమ్ మర్చంట్స్' సంస్థ ద్వారా ఇప్పటివరకు 600కు పైగా అడ్వర్టైజ్‌మెంట్‌లను (యాడ్ ఫిల్మ్) రూపొందించిన అపారమైన అనుభవం దర్శకుడు డి. యమునా కిశోర్ గారి సొంతం. నిరంతరం గ్లామర్, హంగులతో కలర్‌ఫుల్‌గా ఉండే ఆ యాడ్ ప్రపంచం నుంచి కాసేపు బయటికి వచ్చి.. పూర్తిగా ఆధ్యాత్మిక వాసనలు గుబాళించేలా, మనసుకు హత్తుకునేలా ఈ సినిమా తీయడం ఆయనలోని అసలైన సృజనాత్మకతకు, వైవిధ్యానికి నిదర్శనం.రేణు దేశాయ్, శంకర్ ఇందుచూడన్ ప్రధాన పాత్రల్లో సహజమైన నటనతో ఆకట్టుకున్న ఈ సినిమా కోసం, దివంగత మహాకవి శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారు రాసిన ఒక అపురూపమైన పాటను ఉపయోగించారు. కథలోని ఆత్మను ప్రేక్షకుడి గుండెల్లోకి చేర్చడానికి సిరివెన్నెల గారి సాహిత్యాన్ని ఎంచుకోవడం,

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.